క్లుప్తంగా

నేడు కవయిత్రులకు సత్కారం

ఖమ్మంగాంధీచౌక్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్‌లో కవయిత్రులకు ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం తెలంగాణ సాహితీ, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ప్రతినిధి పారుపల్లి ఝాన్సీకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 40 మందికి పైగా కవయిత్రులకు సత్కారం ఉంటుందని పేర్కొన్నారు.

మహిళా దినోత్సవ ప్రత్యేకంగా 'నెలనెలా వెన్నెల'

ఖమ్మంగాంధీచౌక్: నెలనెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, ఏ.ఎస్.కుమార్ తెలిపారు. ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో సోమవారం వారితో పాటు ఖమ్మం కళాపరిషత్, ప్రజానాట్య మండలి ప్రతినిధులు సమావేశమై మాట్లాడారు. భక్త రామదాసు కళాక్షేత్రంలో బుధవారం సాయంత్రం ఆరు గంటలకు మొదలయ్యే కార్యక్రమాల్లో భాగంగా విజయవాడ సిద్దార్థ కళాశాల విద్యార్థినులచే ప్రదర్శనలు, నాటికలు ఉంటాయని తెలిపారు. ప్రతినిధులు డాక్టర్ నాగబత్తిని రవి, డాక్టర్ వేల్పుల విజేత, నామ లక్ష్మీనారాయణ, సదానంద్ పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

ఖమ్మం సహకారనగర్: ఇటీవల నగరంలోని ఒక ప్రైవేటు పాఠశాల భవనం నుంచి ఒక విద్యార్థిని కిందపడి గాయాలు కావటంతో పాఠశాలను స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ చైల్డ్ రైట్ బృందం సభ్యులు బృందాధర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవటంతో పాటు జరిగిన సంఘటనపై విచారణ చేశారు. ఎంఈఓ శ్రీనివాస్, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ భారతి, సభ్యులు లింగయ్య, విష్ణువందన, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కమ్మ మహాజన సంఘం బాలికల వసతిగృహంలో చేతన ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏలూరి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఫౌండేషన్ ప్రతినిధులు పసుమర్తి రంగారావు, దొడ్డ సీతారామయ్య, నాయకులు కండపనేని రత్నాకర్‌రావు, తాళ్లూరి జీవన్‌కుమార్, రఘు, మందటి నరేష్‌చౌదరి, జట్ల శ్రీనివాసరావు, బండి మాధవరావు, నల్లమల్ల రంజిత్, కొంగర పురుషోత్తం, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాన్ని రెండుగా విభజించాలి

తిరుమలాయపాలెం: మండలంలోని హైదర్ సాయిపేట ఎంపీటీసీ స్థానాన్ని రెండు ఎంపీటీసీలుగా ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మండల ఎంపీడీఓ జయరాంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మండడి ఇజ్రాయిల్ మాట్లాడగా పడమర్తి రాజేష్, దాసరి వీరబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

ఖమ్మం సహకారనగర్: విద్యార్థుల చేతుల్లోనే వారి జీవితం ఉంటుందని ప్రముఖ కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ అన్నారు. సోమవారం నగరంలోని గీతాంజలి పాఠశాలలో కరస్పాండెంట్ టీవీ అప్పారావు అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ,టి.అరుణ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

చికిత్స పొందుతున్న మహిళ మృతి

తిరుమలాయపాలెం: మానసిక ఆందోళనతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. మండలంలోని బాలాజీనగర్ తండాకు చెందిన మూడు రాములమ్మ(60) రెండేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆందోళనకు గురికాగా ఈనెల 5న పురుగుల మందు తాగింది. దీంతో ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది.

చెరుకు సుధాకర్‌కు క్షమాపణ చెప్పాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడగా కన్వీనర్ వీరభద్రం, కో కన్వీనర్లు వెంకటరమణ, భద్రూనాయక్, రెహమాన్, షేక్ నజీమా, సోమరాజ్, శ్రీనివాస్, రామారావు, రమ్య, ఉపేంద్ర, హనుమంతరావు పాల్గొన్నారు.

అనుసంధానం జటిలం!

సమస్యగా ఆధార్, బ్యాంక్ ఖాతాల లింక్

- సరిగా జతకాక చెల్లింపులు నిలిపివేత
- పాలేరు డివిజన్‌లో పనులకు దూరంగా 'ఉపాధి' కూలీలు
- జాబ్‌కార్డులు, ఖాతాల అనుసంధానంలో ఆలస్యం



కొత్తకొత్తూరులో కేవైసీ పనులు చేయిస్తున్న ఏపీఓ సునీత (ఫైల్)

నేలకొండపల్లి: ఉపాధి హామీ పథకం పనుల చెల్లింపులకు ఆధార్, బ్యాంక్ ఖాతాల అనుసంధానాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు ఉపాధి కూలీలకు సమస్యగా మారింది. ఆధార్‌కార్డులు లేకపోవటం, ఉన్నా జాబ్ కార్డులకు అనుసంధానం కాకపోవటం వల్ల కూలీలకు పని దొరకని పరిస్థితి నెలకొంది.

అనుసంధానం ఉన్న వారికే వేతనాలు..

పాలేరు నియోజకవర్గంలో దాదాపు 40 వేల మంది ఉపాధి కూలీలకు జాబ్ కార్డులు ఉన్నాయి. వీరిలో 30 వేల మంది పనులను ఉపయోగించుకుంటున్నారు. ఇందులో సుమారు 2 వేల మందికి పైగా ఆధార్ కార్డులు అనుసంధానం చేయాల్సి ఉంది. ఆధార్ కార్డులు లేని వారిని పనుల్లోకి తీసుకోవడం లేదు. ఆధార్ కార్డు ఉన్న వారు పనులు చేస్తున్నారు. వీరి వేతనాలు చెల్లింపులు కోసం ఆధార్ బ్యాంక్ సంఖ్య అనుసంధానం ప్రక్రియను పరిశీలించగా సక్రమంగా లేదని దీంతో చెల్లింపులు నిలిపివేశారు. ఉపాధి హామీలో ఒక్కో మస్టర్ కింద పది మంది వరకు కూలీలుంటారు. అందులో ఏ ఒక్కరికి ఆధార్ బ్యాంక్ ఖాతా అనుసంధానం జరగకపోయినా మిగిలిన తొమ్మిది మందికి చెల్లింపులు రావు.

కూలీల ఆందోళన..

ఉపాధి హామీ పథకం పనులు జరగక, మరో వైపు చెల్లింపులు నిలిచిపోవటంతో కూలీలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. తమకు సమీపంలో ఆధార్ కేంద్రాలు లేక, అవగాహన లేకపోవటంతో తమ పేర్లు నమోదు చేసుకోలేదు. కొంత మంది కార్డులున్నా సరైన వివరాలు ఇవ్వక తప్పుగా నమోదయ్యాయి. ఆధార్ సంఖ్య పరిశీలనకు వెళ్లిన కొందరికి వేలిముద్రలు సరిపోలేదు. ఈ పరిస్థితుల్లో కొత్త విధానం అమలయ్యే వరకు పాత విధానాన్ని కొనసాగించాలని ఉపాధి హామీ కూలీల కోరుతున్నారు.

ఉపాధి పనులకు కూలీలు దూరం..

ఆధార్, బ్యాంక్ ఖాతాలకు అనుసంధానం పూర్తి స్థాయిలో కాకపోవటంతో చాలా మంది ఉపాధి హామీ పనులకు దూరంగా ఉంటున్నారు. చాలా మంది కూలీల వివరాలు పొంతన లేకుండా ఉన్నాయి. ఇది వరకు పనిచేసిన మహిళా కూలీ పెళ్లి జరిగి మరో గ్రామానికి వెళ్లిపోవటం అక్కడి చిరునామా తో ఆధార్ అప్‌డేట్ చేసుకోటం, ఇంటి పేరు మారటంతో గందరగోళం నెలకొంది. జాబ్‌కార్డు, ఆధార్ కార్డులో పేర్లు ఒకేలా ఉంటేనే ఎన్‌బీసీలో నమోదు చేసేందుకు వీలు ఉంటుంది. వేతనం డబ్బులు పొందాలంటే కేవైసీ చేసుకోవాలని సూచిస్తున్నారు.

అనుసంధానం గురించి తెలియదు



ఉపాధి పనులకు సంబంధించి ఆధార్ కార్డుతో బ్యాంక్ ఖాతాను అనుసంధానం చేయాలని తమకు తెలియదు. అధికారులు స్పందించి తమ ఖాతాకు సంబంధించి పనులు పూర్తి చేయాలి. వెంటనే ఉపాధి పనులు కల్పించాలి. ఆధార్ పని పూర్తి కానందున్న పనులు లేవని చెబుతున్నారు.

– మండడి చంద్రయ్య, అనంతనగర్, ఉపాధి కూలీ

కూలీలకు అవగాహన కల్పించాలి



ఆధార్ కార్డు, బ్యాంక్ అనుసంధానంపై కూలీలకు అవగాహన కల్పించాలి. ఈ పనులు చేయకపోవటంతో పని చేసిన కూలీలు కూడా ఇబ్బంది పడుతున్నారు. అధికారులే స్పందించి, క్షేత్ర స్థాయిలోఈ ప్రక్రియ ను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కూలీలకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– ఈవూరి సుజాత, సర్పంచ్, చెరువుమాదారం

ప్రక్రియ కొనసాగుతోంది



ఆధార్, బ్యాంక్ ఖాతాల అనుసంధానం పై కూలీల్లో అవగాహన కల్పిస్తూ ప్రక్రియ ను కొనసాగిచటం జరుగుతుంది. త్వరలోనే కూలీలందరిది ఆధార్, బ్యాంక్ ఖాతా అనుసంధాన ప్రక్రియ పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నాం. కూలీలకు నిర్ణయించిన లక్ష్యాల మేరకు పనులు కల్పించనున్నాం.

– కె.జమలారెడ్డి, ఎంపీడీఓ, నేలకొండపల్లి

సీఎంపై అభాండాలు వేయడం సరికాదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఖమ్మంరూరల్: ముఖ్యమంత్రి కేసీఆర్‌పై అసత్య ఆరోపణలతో అభాండాలు వేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, ఆత్మకమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి తెలిపారు. సాయిగణేష్‌నగర్‌లోని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... నియోజకవర్గంతో పాటు అత్యంత కరువు పీడిత ప్రాంతమైన తిరుమలాయపాలెం మండలానికి ఎస్సారెస్పీ, భక్త రామదాసు ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సీఎంపై పలువురు తప్పుడు విమర్శలు చేయడం గర్హనీయమని పేర్కొన్నారు. కాగా, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అంటే తమకూ అభిమానమేనని.. ఆయన విగ్రహాలను తీయించాల్సిన అవసరం ఎమ్మెల్యేకు లేదన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీలు బెల్లం ఉమ, బోడ మంగీలాల్, బానోత్ శ్రీనివాస్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ధనలక్ష్మి, జెడ్పీటీసీ ఏ.వరప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం బ్రహ్మయ్య, ఇంటూరి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డేకు స్పందన

ఖమ్మంక్రైం: పోలీస్ కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేకు విశేష స్పందన లభించింది. ఈమేరకు పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన సీపీ విష్ణు ఎస్.వారియర్ చట్టపరిధిలో విచారణ చేపట్టి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

యువకుడి అదృశ్యంపై కేసు

తిరుమలాయపాలెం: మండలంలోని జల్లెపల్లికి ఓ యువకుడి అదృశ్యంపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన అజ్మీరా శివ వాటర్‌ప్లాంట్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 28న ఇంట్లో నుండి వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ

ఖమ్మం వైద్యవిభాగం: సాధీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మ్యాన్‌కైండ్ ఫార్మా సహకారంతో హెచ్ఐవీ రోగులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. సోమవారం పెద్దాస్పత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రవీణ అందజేశారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, ఆర్ఎంఓ అమర్‌సింగ్, ఏఆర్‌టీ మెడికల్ ఆఫీసర్ మోహన్‌రావు, కౌన్సిలర్ సీతారామలక్ష్మీ, నాగయ్య, సాధీ సంస్థ పీఓ ఇనాయత్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ప్రమీల పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: ప్రధానమంత్రి టీబీ ముక్తుభారత్ అభియాన్ నిక్షయ మిత్ర ఆధ్వర్యంలో క్షయరోగులకు పౌష్టికాహారం ఎం.వెంకటాయపాలెంలోని పీహెచ్‌సీ కేంద్రంలో డాక్టర్ శ్రీదేవి పంపిణీ చేశారు. శ్రీరాములు, టీబీనోడల్ పర్సన్ సూపర్‌వైజర్ విజయ్‌కుమార్, శ్యామలత, శారద పాల్గొన్నారు.

'ఎస్‌బీఐటీ'లో ఫ్రెషర్స్‌డే



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్మన్ కృష్ణ, తదితరులు

ఖమ్మం సహకారనగర్: ఎస్‌బీఐటీ కళాశాలలోని డిప్లొమా విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ జి.కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు పలు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, సుభాష్‌చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జ్ జహీరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా పోస్టర్ల ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లతో వైద్యులు, ఉద్యోగులు

ఖమ్మం వైద్యవిభాగం: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు గ్రీన్ ఇండియా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమవారం పెద్దాస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడగా డైటీషియన్ సూర్యపోగు మేరి, వైద్యులు తులసి, దుర్గ, దివ్య, సమీరా, నవ్య పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

నేలకొండపల్లి: మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్టాలి, చట్టాలను కఠినంగా అమలు చేయాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.శిరోమణి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన అంతర్జాతీయ మహిళ శ్రామిక దినోత్సవం సమావేశంలో జిల్లా కార్యదర్శి టీ.ఝాన్సీ, స్వరూప, లక్ష్మి, మమత, నిర్మల, ప్రియాంక, అరుణ, విజయ, ప్రమీలా, మణి, సామిని, పాల్గొన్నారు.

పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ర్యాలీ

ఖమ్మం మామిళ్లగూడెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, పీఆర్టీయూ భవనంలో సదస్సు నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, మనీ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, నాయకులు కాసిం, లక్ష్మినారాయణ, మోహన్‌రావు, జానకి, కవిత, కళావతి, సుధా, లక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'హోలీ' సంబురాలు

నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో హోలీ పండుగను పురస్కరించుకొని సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హోలీ పండుగ ప్రాధాన్యతను తెలియచేయటంతో పాటు ప్రకృతి సిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.

– ఖమ్మం సహకారనగర్



రెజొనెన్స్ శ్రీనగర్‌లో హోలీ సంబురాల్లో పాల్గొన్న డైరెక్టర్ శ్రీధర్‌రావు, కృష్ణవేణి



సర్వజ్ఞలో డైరెక్టర్ నీలిమ తదితరులు..



త్రివేణిలో..



టైనిటాట్స్ పాఠశాలలో..



స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో..

పెన్షన్‌దారుల సమస్యలు పరిష్కరించాలి



ఫిర్యాదులను పరిశీలిస్తున్న కమిషనర్, మేయర్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఆసరా పెన్షన్‌కు అర్హత ఉండి, వచ్చే పెన్షన్ ఆగిపోయిన లబ్ధిదారుల సమస్యను సత్వరమే పరిష్కరించాలని మేయర్ పునుకొల్లు నీరజ అధికారులను ఆదేశించారు. సోమవారం కేఎంసీలో పెన్షన్‌దారుల సమస్యపై నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో అర్హులై పెన్షన్ రాకుండా ఉన్న వారి నుండి దరఖాస్తులను తీసుకొని, వారి ఆధార్, బ్యాంక్ ఖాతాలను కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆధార్ వివరాలు సక్రమంగా లేకపోవడంతో ఆసరా నిలిచిపోయిందన్నారు. పెన్షన్ జమ కాని లబ్ధిదారులు బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ నెంబర్‌ను పొందు పరిచి వెంటనే పెన్షన్ నగదు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు.

ఫిర్యాదులు స్వీకరణ..

కేఎంసీ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్, రెవెన్యూ మేళాలో ఫిర్యాదులు తీసుకున్నారు. ఇంటి నెంబర్లు, మ్యుటేషన్లపై ఫిర్యాదులు అధికంగా వస్తుండడంతో వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, ఆర్ఓ జి.శ్రీనివాస్, ఇంజనీరింగ్ సిబ్బంది డీఆర్‌డీఏ డీపీఎం రేవతి, విష్ణు, అనిత, రోజా తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

నేలకొండపల్లి: మండలంలోని మోటాపురంలో నిర్మించిన శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు ఈనెల 9నుంచి 11వ నిర్వహించనున్నారు. ఈమేరకు నిర్వాహక కమిటీ సభ్యులు సోమవారం పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. మందిరంలో విగ్రహాన్ని పోటు ధనలక్ష్మి అందించగా, 9నుంచి మొదలయ్యే ఉత్సవాల్లో భాగంగా 10వ తేదీన విగ్రహ ప్రతిష్ఠాపన ఉంటుందని తెలిపారు. సభ్యులు చావా నవీన్, కృష్ణారావు, కోటయ్య, చావా కిరణ్, నున్నా రవికుమార్, బెల్లం వాసు, హరీష్, శంకరయ్య, జగన్ పాల్గొన్నారు.

న్యాయం చేయడానికే న్యాయ సేవాధికార సంస్థ

రఘునాథపాలెం: మహిళ వివక్షకు గురైనప్పుడు వారి హక్కులను కాపాడడంతో పాటు న్యాయం చేసేందుకు న్యాయసేవాధికార సంస్థ కృషి చేస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్‌పాషా పేర్కొన్నారు. రఘునాథపాలెంలోని రైతువేదికలో సోమవారం న్యాయ సేవాధికార సంస్థ, జాతీయ మహిళా కమిషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన న్యాయచైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. మహిళలు ఏ అంశంతో సంబంధం లేకుండా ఉచిత న్యాయసాయానికి అర్హులని తెలిపారు. న్యాయవాదులు శ్రీలక్ష్మి, రమాదేవి, సీడీపీఓ కవితతో పాటు కృష్ణకుమారి, విజయకుమారి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణం

కూసుమంచి: మండలంలోని మల్లాయిగూడెం గ్రామంలో సోమవారం గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కల్యాణాన్ని నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మెండం బాల గురవయ్య, లక్ష్మమ్మ దంపతులు, సర్పంచ్ బీబ్లీ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చాలి

నేలకొండపల్లి: కంటివెలుగు కేంద్రంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి సూచించారు. మండలంలోని సుర్దేపల్లిలో కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీఓ కె.జమలారెడ్డి, సర్పంచ్ తోళ్ల వెంకటేశ్వర్లు, కంటి వెలుగు వైద్యాధికారి కె.రాధాకృష్ణ, పీహెచ్ఎన్ కె.వాణి, తదితరులు పాల్గొన్నారు.

హిందూధర్మంపై ప్రచారం

తిరుమలాయపాలెం: మండలంలోని హైదర్‌సాయిపేటలో ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక గుండెపూడి కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కుల మతాలను రూపుమాపడానికి ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఉపయోగపడుతుందని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్, ఉమేష్, అంజి, గణేష్, రామ్మూర్తి మల్సూర్, మమత, శైలజ, స్వాతి, హేమలత, అనిత పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడు శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం పునర్నిర్మాణం చేసి 16 రోజులు పండుగ పేరుతో గ్రామస్తులు మరో సారి దేవాలయంలో ప్రత్యేకపూజలు, అభిషేకం పూజలు చేశారు. సర్పంచ్ బాతులరమణి సుధాకర్, ఉపసర్పంచ్ కొంటిముక్కల వెంకటేశ్వర్లు దంపతులతోపాటు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని శ్రీరామకృష్ణ విద్యాలయంలోని విద్యార్థులకు సోమవారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల అధ్యక్షులు, శ్రీరక్ష ఆస్పత్రి యజమాన్యం గొంగూర వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం వైద్యులు మానస, సిస్టర్ వనజలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సంతోష గౌతం, సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు సత్కారం



నాగభూషణాన్ని సత్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్‌గా మూడేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కూరాకుల నాగభూషణంను తెలంగాణ రాష్ట్ర నూర్బాషా దూదేకుల ముస్లిం మైనార్టీ జిల్లా సంఘం సోమవారం ఖమ్మంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో సత్కరించింది. ఈ సందర్భంగా నాగభూషణంను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ గోపాలపురం మీరా, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా, ఎండీ.అబ్దుల్ కలాం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, పుల్లా సాహెబ్, సయ్యద్, ఇయాన్ కేఫ్, నియోజక వర్గ ఇన్‌చార్జ్ మైలాలి, ఖాసీం, మండలాధ్యక్షుడు సిద్దావలి పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు




ఖమ్మం మామిళ్లగూడెం: మల్లీశ్వరితో పాటు మహిళలను సన్మానిస్తున్న ఆర్ఎం ప్రభులత

ఖమ్మం మామిళ్లగూడెం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆర్టీసీ ఖమ్మం డిపో ఆధ్వర్యంలో సోమవారం కొత్త బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పాలక అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి బ్రహ్మకుమారీస్‌లతో పాటు మహిళా ప్రయాణికులను ఆర్ఎం ప్రభులత ఘనంగా సత్కరించారు. డాక్టర్ గిరిసింహరావు,డీఎం శ్రీనివాస్, సీఐ రామయ్య, మహిళలు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తమ మాతృమూర్తులకు పుష్పార్చన చేసి పాదాభివందనం చేశారు. మాజీ ఎస్ఎంసీ చైర్మన్ ఎస్. రవి పాఠశాలకు రూ.5వేలు విరాళం అందించారు. ప్రధానోపాధ్యాయురాలు బి.శివకుమారి, కనకదుర్గ, గ్రామపెద్దలు రాజేశ్వరి, ఎస్ఎంసీ చైర్మన్ టి. శైలజపాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: నగరంలోని లింబ్ సెంటర్లో ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అసోసియేషన్ అధ్యక్షురాలు మేదరమెట్ల స్వరూపరాణి అధ్యక్షతన కేక్ కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పారుపల్లి హేమలత, కొంగర రత్నం, నల్లమోతు శేషారత్నం, ప్రమీలరెడ్డి, గాయని శ్రీలతను సన్మానించారు.

గోటి తలంబ్రాల శోభాయాత్ర..



శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

రఘునాథపాలెం: భద్రాచల రామచంద్రునికి కల్యాణానికి సమర్పించనున్న గోటి తలంబ్రాలతో మండలంలోని చిమ్మపూడి గ్రామంలో సోమవారం గ్రామస్తులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబ మురళీ కృష్ణమాచార్యులు, గ్రామస్తులు నాగండ్ల పుల్లయ్య, వెంకటేశ్వర్లు, కొటేరు మోహన్ రెడ్డి, గుత్తా వంశీ, గాదె వెంకటరెడ్డి, లింగాల వెంకట రెడ్డి, గాడిచర్ల సత్యనారాయణ తదితర భక్తబృందం ఈ శోభాయాత్రను గ్రామంలో నిర్వహించారు.